ఫ్రాదరీ గే్రబ్రియల్ దొర కేమీ పా బో లేదు. అంతఘోరం జరుగు దని తెలిస్తే తనలా చేసి ఉండేవాడు డు. ఈవెనింగ్ వాక్ కి మామూలుగా బ లు దేరి వైట్ వాషింగ్ సరిగ్గా జరి దో లేదో స్వయంగా చూద్దామని సూ లు బిల్డింగ్ వైపు రావడంతో కొంప ని గింది. ఇంతకీ తను వచ్చేసరికి శీ లా మేమో చీకటి తరుముకు వస్తూనే ంది. పనివాళ్ళు ఎవరూ లేరు. తోట లి శలవు పెట్టేడు, లేదు. కాపలా డు ధర్మసందేహంగాడు కూడా ఎక్క డో లోపల ఉన్నట్టున్నాడు. అలికిడి లే .

గేటు దగ్గిరపడుతుంటేనే లోపల్ను చి ఏదో కర కర మనే చప్పుడు స్పష్ట గా వినిపిస్తోంది. మళ్ళీ ఏ పశువో జొ డి ఉంటుంది, కాంపౌండు గోడ లో ల కలకల లాడుతున్న పూలమొక్కల పర సలు నామరూపాలు లేకుండాతొక్కేసిం . ఏళ్ళ తరబడి కృషిచేసి తను తీర్చి దిద్దిన తోట నిమిషాలమీద పాడయిపోవ డంతో అతనికి ఒళ్ళు తెలియలేదు చేతి కర్ర బలంగా విసిరేడు. వెనకనుంచి ఎవరో వస్తున్నట్టు అవు చూసినట్టులేదు. తప్పుకో లేదు. అది మామూలు చేతికర్రా కాదు. లోపల యినపకడ్డీ అమర్చబడి ఉన్నది. ఆవుకి గతలరాని చోట తగిలినట్టుంది. పెద్ద అరుపు అరచి కుప్పలా కూలబడి పోయింది. ఆ అరుపు విని అటువైపు పెద్దగేటు తాళం చేసి వస్తున్న ధర్మసందే హం అక్కడికి పరిగెత్తుకు వచ్చాడు. గే్రబ్రియల్ తన కోపమంతా వాడి మీద చూపించాడు. ముందా అవుని బయటకి తగిలెయ్యమని ఆదేశించాడు. ధర్మసందే వుని కొట్టి చంపేడు! నుదుటని బట్టిన చెమట బిందువులు తుడుచుకుంటూ అతను మేడమీద తనగదిలోకి వెళ్ళిపోయి అద్దాల కిటికీ దగ్గర నిలబడ్డాడు.

అప్పుడే చుక్కలు ఒక్కొక్కటీ మెరియడం ప్రారంభించాయి. అతను వాటి చూసుకున్నాడు. రేడియం ముళ్ళు ఏడున్నర చూపిస్తున్నాయి. అక్కడ అలా నిలబడ్డం అతని కెంతో యిష్టం. అదే యివాళ విషమయిపోవడం అతనికెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. పగటిపూట ఆ అద్దాల కిటికి దగ్గర నిలబడి కిందికిచూస్తే తను ఎవరికీ కనపడడు. అందర్నీ తను చూడొచ్చు. మబ్బుల్తో దోబూచు లాడు తున్న పిట్టల్తోపాటు గుడ్డి మబ్బుల వెనక దొంగాట లాడుకుంటున్న పిల్లల్ని కూడా- వాళ్ళ సహజ సుందర ప్రకృతులతో—

# గోవ్యా గోమాయువ్యం

## అవసరాల రామకృష్ణారావు

ఎత్తుగా ఉంటుంది గనక ప్రయత్నించి పైకి గెంతొచ్చు నేమోగాని పైనుంచి లోపలికి పశువులు జొరబడే అవకాశం ఎలాగా లేదు, లికెట్ గేటు లోపల గడియ పెట్టడం మరచిపోయాడు కాబోలు... వెధవ అశ్రద్ధ. గే్రబ్రియల్ విసుక్కుంటూ లోపల ప్రవేశించాడు.

ఎదురుగుండా కంటపడిన దృశ్యం అతని ఒళ్ళు వేడెక్కింది. ఆ మసక క టిలో ఆవొకటి ప్రవేశించి చేసిన వి నాశనం స్పష్టంగా కనిపిస్తూనే ఉ ది. కే బే.జీ.మ డి పమలిపారేసింది. బీ . తీగెల్ని పువ్వులతో పిందెలతో లాగేసిం , హం ఆవుని కాలితో తన్ని చూశాడు, తో మోకాలితో పొడిచి చూశాడు, కర్రతో అదిలించి చూశాడు. దానిలో చలనంలేదు. ఒకపక్క నేల వేసినట్టు ఉన్న దాని మెడ చూడగానే వాడి పై ప్రాణం పైనే పోయి నట్టయింది.

వాడి మొహం చూడగానే గే్రబ్రియల్ కి జరిగిందేమిటో అర్ధమయిపోయింది. పాప చింతతో అతని గుండె విల విల లాడి పోయింది. కాలికి దెబ్బ తగిలిన కుక్క పిల్లకి స్వయంగా మందు రాసి కట్టు కట్టే మనస్తత్వం తనది. అలాంటిది యివాళ తన చేతుల్తో తను నోరెరగని ఒక పశు అక్కణ్నుంచే చూడొచ్చు. పేరుకి బంగళా ఉందిగాని ఈ స్కూలు బిల్డింగ్ గే తన సర్వస్వం. అవును. ఈ దేశం గాని దేశంలో తన కెవరున్నారు. లేకేం, పిట్టలూ, ఈ పువ్వులూ ఈ పిల్లలూ ఇంత కన్న యింకేం ఆస్థి కావాలి మనిషికి !

పదేళ్ళ కిందట మిషనరీగా తను ఈ ప్రాంతానికి వచ్చాడు. ఆ రెకరాల జాగాలో అందమైన చిన్న చర్చీ, అనుబంధంగా చిన్న స్కూలు ఆరంభించాడు. చుట్టూ తోట వేయించాడు. ఎక్కణ్నుంచో తెల్ల గెడ్డపు కిరస్తానీతాత ఒకడు పిల్లల్నెత్తుకు పోడానికి వచ్చాడనే భయం చిరుగుండెల్లో

తగ్గించడానికి ఏళ్ళతరబడి పట్టింది, ఫరవా లేదు, తను నాటిన కొబ్బరిచెట్లు పువ్వులు విడి పువ్వులు వెదజల్లే సమయం ఆసన్నమయింది. తను విశ్వాసం నాటినది పెద్ద వాళ్ళలోనే. ముఖ్యంగా తన మతస్థుల లోనే. గొర్రెపిల్లని ఎత్తుకున్న యేసుక్రీస్తు పెయింటింగ్ పక్క గోవుకి జారబడి మురళి వాయించే శ్రీకృష్ణ పటం మెయిన్ హాల్‌లో ఉంచాలనే తన ప్రతిపాదనమీద పైకి ఎన్ని పితూరీలు వెళ్ళేయని! స్కూల్ స్టాఫ్‌లో నాన్ క్రిస్టియన్స్‌కి అవకాశం కల్పించినందుకు తనకి ఎన్ని వార్నింగ్సు వచ్చాయని! పోన్లె ఏం



చేస్తాం....పెద్దల మనసులు అలా ఉండనీ....తమలో ఒకరిగా గుర్తించార తాతా అని ప్రేమగా పిలుస్తారు. పర పవిత్రమూర్తులు పసిపాపలు, తన పా ళాల విద్యార్థులు. వాళ్ళకోసమే తనజీవిత అంకితమైపోనీ....

"బాబుగారూ, ఆవు చచ్చిపో నట్టుంది....అదెవరిదో ఏమిటో....

ధర్మసందేహం మాటలతో ఉలిక్కి పడి గేబ్రియల్ మళ్ళీ ఈ లోకంలో వచ్చాడు. కొండంత సమస్య ముందుం కుని సముద్రమంత లోతుకి తన ఆలో చలు పంపిస్తున్నందుకు అతనికి త పౌడీ లేని నవ్వొకటి వచ్చింది. నిం ప్రాణాన్ని ఒకటి నిలువునా తీశాడు ఇవ తను. ఏమిటి ఎలా నిష్కృతి ?

'తెలుగు మేస్టారి ఇల్లు దగ్గరే.... కే సుకు రానా? అయన కిలాంటివన్నీ బా తెలుస్తాయి. అయన దగ్గరకూడా ఒక రెండో ఆవు లుండాలి. ఒకవేళ ఆయ దేమో ఇది....'

ఫాదరీ తల ఊపేడు, మరో పా గంప దాటకుండా షణ్ముఖశర్మ స్కూ కాంపౌండులో ఉన్నాడు.

'హరహర, పొద్దున్న లేచి ఎం దుర్వార్త విన్నాను. నోరెరుగని పశువు నాలుగు గడ్డిపరకలు కొరికి కాలం వె ళుచ్చే పరమసాధువు. మనల్ని అన్న అడిగిందా, నీరు అడిగిందా! ఆఖరికి దా మ్లేచ్ఛుల చేతిలో రాసిపెట్టుంది' కోపం అతని ఒళ్ళు ఊగిపోయింది. అయి ఎలాగో తమాయించుకున్నాడు. నీరోజు దగ్గిరపడ్డాయిరా గోమాంస భక్షకా! పోతే ఇంత దురాగతానికి సిద్దపడవు' అ గొణుక్కుంటూ మేడమెట్లు ఎక్కేడు.

"ఆ ఆవు మీదా ?" అనిఅడిగే గేబ్రియల్.

"నాదా అంటారా? పెద్దదొరలుమన్ని చాలి. తమరు మా దేశ క్షేమం కోరి నుండి పంపబడిన దేవదూతలు....తెల్లనివన్నీ నీళ్లూ, పొరపాటు, తెల్లనివన్నీ పాలూ నల్లనివన్ని నీళ్లూ అనుకుంటారు. ఇక్కడి వాతావరణం ఎంత క్లిష్టమయిందో ఎన్నాళ్ళయినా తమరు పోల్చుకున్నట్టు లేదు!"

"నేను అడిగింది ఆ అవు మీదా అని."

"అదే అదే మనవి చేస్తున్నాను .... ప్రభువులు....తమదగ్గిర నేనెంత. భృత్యమాత్రుణ్ణి .... మాటకి అడ్డు వచ్చాను.... మన్నించాలి."

"ఆ ఆవు...."

"అవును, అవును....అక్కడికి వస్తున్నాను. ఆ ఆవు నాదా అని అడిగేరు.ఏంచెప్పను! అది నా ఒక్కడి సొమ్మూ కాదుగద! మా దేశానికంతటికీ ఉమ్మడి ఆస్తి అది. పూజాల కంతటికీ పరమ పవిత్రమూ, మహా పూజ్యమూ అది. మమ్మల్ని పాలించే తెగకి చిహ్నం కూడా అదే. భూసురులతో సమానంగా పూజిస్తాం మేం గోవుల్ని. ఆవు శరీరంలో మాకు శిరోధార్యం కాని భాగమంటూలేదు. గోవు గురించి ప్రత్యేకించి పురాణమే ఉన్నట్టుంది మాకు. బతికుండగానే కాదు చచ్చిం తర్వాత కూడా ఆవుతో పనుంది మాకు. అవు చచ్చాక కాదు. మేం చచ్చాక అపరకర్మల్లో గోదానం అతి ముఖ్యమైంది మాకు. గోవు తోక ఒకటి దొరకకపోతే వైతరణి ఎలాదాటగలమండి చెప్పడిమేము.'

"అవును బతికుండగానే కాదు చచ్చిం తర్వాత కూడా ఆవుతో పనుంది మాకు. మీరు చచ్చాక కాదు, ఆవు చచ్చాకే...." అనుకున్నాడు ఫాదర్. అతనికి ఆ మధ్య జరిగిన సంఘటన ఒకటి గుర్తుకొచ్చింది.

మోకాళ్ళలో సత్తువ సన్నగిల్లిపోయి నడుస్తూ నడుస్తూ ఆ మధ్య ముసలి అమె ఒకటి నాలుగుదార్ల కూడలిలో కీళ్ళు జారిపోయి కూలబడిపోయింది, ఇదే కాదు, దీని సంతతి కంతటికీ మెయిన్‌రోడ్డే శరణ్యం. ఏ పట్నంలో ఏ అర్ధరాత్రి ఏ రోడ్డు పరికించినా విశాలమైన భూమాత మీద విశ్రాంతి తీసుకుంటూన్న గోమాత దర్శనం తప్పించుకోలేరు దీనికి కారణం మీరు గోవుని పూజిస్తారు. పోషించరు! ఇంతకీ ఆ ముసలి ఆవుది ఎంత పశుచర్మమైనా మండుటెండలో మలముల రోజుల తరబడి మాడి ఆరచే శక్తిని కూడా కోల్పోయేదాకా వచ్చింది. కొద్దిగా తల ఎత్తడం దీనంగా చూడ్డం. ఇవి మాత్రమే మిగిలేయి దానికి. ఇన్ని మంచి నీళ్ళు తెచ్చి దానిముందు పెట్టే నాదుడు కూడా లేకపోయాడు. మనుషులు వస్తున్నారు వెడుతున్నారు, ఎవరి పనులు వాళ్ళవిమరి ఓరోజు అ గోవు బాధలు తీరిపోయాయ. అంతే, జన ప్రవాహం ఆగిపోయింది! చందాల పళ్ళేలు నిండిపోయాయి. పెద్ద బండి చేయించారు. గో శరీరాన్ని అందులో చేర్చేరు. దాని మొహాన్ని ఇంత పసుపూ అంత కుంకుమా మెత్తేరు. మేళతాళాలతో దాని శరీరాన్ని తీసుకువెళ్లేరు.

"తమరు నామాట వింటున్నట్టు లేదు" అన్నాడు శర్మ,

పాదర్ తల ఎత్తేడు,

"ఏదీ నేను అడిగిందానికి మీరు జవాబు చెప్పందే!"

"చిత్తం చిత్తం ఆ సంగతి విన్నవించాలనే ఇంత ప్రయత్నమున్నూ. జరిగిన విషయం ధర్మ సందేహం ద్వారా తెలుసుకున్నాను. తెలిపిచేస్తేనేం తెలియక చేస్తేనేం ఇది గోహత్య ఇంతకన్న మహాపాతకం ఉండదు. పంచమహాపాతకాల్లో యిలాంటి వాటిని మావాళ్లు ప్రథమ శ్రేణిలో చేర్చేరు, ఇది చేసినవాళ్ళకి యిక పుట్టగతులుండవని మా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి, గేబ్రియల్ ముందున్న బల్లని కోపంగా తోసి లేచినిలబడ్డాడు.

మిష్టర్ శర్మా .... విషయాన్ని మీరు మరింత కాంప్లికేట్ చేసిపారేస్తున్నారు.

నేను మిమ్మల్ని కబురంపిం( యీ ఆవు ఎవరిదో తెలుసుకుందామని . ...కా ఇన్ఫ్ర్మేషన్ తెలుస్తే చెప్పండి ... పోతే....!'

"అదే అదే అది చెప్ప్దా నే యింత ఉపోద్ఘాతమున్నూ .... తమ ... అడిగింది కలిపియ్యకపోతే సేవకవర్గ( మేమెందు కండి మరి? జగపతి శాస్త్రుల్గ ...నీ మాకు బావమరిది వరస వాడిదే ఆ... నుదుటి మీద గోధుమ రంగు మచ్చా అదీ నాకు గుర్తే. మా ఎన్నికయిన ప(...)ండి అది. పశువు లండీ కామధేనువు(...)! పూటకి కుంచెడు పాలు యిచ్చేది, ప(...)ంది గల కుటుంబం అది. వాళ్ళందరూ తాగినంత తాగి పారబోసినంత పో(...)బొయ్యగా రోజుకి రెండుపుంజీల రూపా(...)యిలు వచ్చే దండి దానిమీద. అసలలా(...) పశువు లున్నాయా యిప్పుడు! అంద(...) దానిదినం తీరిపోయింది. పాపం వాళ్ళ నోటిదగ్గర కూడు పడగొట్టేసినట్టయింది గంపెడు పిల్లల తల్లి మా చెల్లెమ్మ.... (పా)పం ఇక ముందు రోజులెలా వెళ్ళ(...)స్తుతుందో ఏమో....తమకి మాత్రం ఏం (తె)లుసు ఏదో మామూలుగా కర్ర విసిరే(...). పొద్దుట లేచి ఎందరు కర్రలు విసరడం (లే)దు! ఇంత విపరీతం కద్దా! ఇంతకి రోజు(...) (గో)హత్యం.

"ఐయాం ఆపుల్లీ సారీ మి(...)ర్ శర్మా-విజానికి నా దృష్టిలో అన్ని (జ)ంతువులూ ఒకటే. గాడిద చావుకన్న (...) చావుకి ఎందుకెక్కువ కన్నీరు కార్చా(...)రో ఎంత ఆలోచించినా అర్ధంకావడంలే(దు) నాకు....

'పావుకేజీ బీఫ్ ఉంటే (...)ని రోజు వెళ్ళదు మీకు - సీకెలా అర్ధవ(...)తుంది!'' అని గొణుక్కున్నాడు శర్మ.

"ఏమిటి మీలో మీరే ఏదో (అ)నుకుంటు న్నారు?''

"అబ్బే అబ్బే .... చీమక్కై(నా) హాని చెయ్యని మత బోధకులే తమ(రు). ఎంత ధర్మసంకటం వచ్చిపడిందీ (అ)ని (వి)చా రిస్తున్నాము.''

"ఏం చెయ్యమన్నారు! నా చేతిలో దానికి ఆయువు మూడింది గనక ఆ ఫేమి లీకి నష్ట పరిహారం చెల్లించు(...)డం నా కనీస బాధ్యత. ఆవు ఖరీదు మీద సరి అయిన అయిడియా లేదు నా(...). ఖాగా పాలిచ్చే పశువు అని చెబుతున్నా(రు). మీకు వెయ్యిరూపాయిల చెక్కు రాసి ఇప్పుడే ఇస్తాను. మీ బావమరిదిని పి(లి)పించి నా క్షమాపణ చెప్పి చెక్కు అంద(జే)య్యండి. ఇది తాత్కాలికంగా యిచ్చే రిలీఫ్ మాత్రమే. ఏకంగా ఆ ఫేమిలీకి ఏదో ఏర్పాటు చేద్దాం ఏమంటారు?''

"తమరు ఎంత అమాయకులు !'' అన్నాడు శర్మ. ఆమాటకు జవాబుగా,

'అదేమిటి ?' అన్నాడు (గ్యా)బ్రియల్ తెల్లబోయి.

'వస్తున్నా, వస్తున్నా .... అమాటే మనవి చేస్తున్నా. తమరు మా జగపతి శాస్త్రులకి జరిగిన నష్టంగు(రిం)చే ఆలో చిస్తున్నారు. తమరికి జరగబోయే నష్టం యెంతటిదో తాము ఎంతటి ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్నారో ఏమాత్రం అర్ధంచేసుకున్నట్టు కనపడదు. అమాయ కత్వం అంటే యింకెలావుంటుంది !'

ఫాదర్ నుదుట చిన్న ముడితా, ఆ ముడతలో కాస్త తడి స్పష్టంగాకనిపించి శర్మ మరింతగా వుత్సాహం తెచ్చు కున్నాడు.

'ఎక్కణ్ణుంచో వచ్చారు తమరు. ఎన్నాళ్ళనుంచో కృషిచేస్తున్నారు. మా భాష నేర్చుకున్నారు. మా అలవాట్లు తెలుసుకున్నారు. మాలో యిమిడిపోదా మని ప్రయత్నిస్తున్నారు. కాని, మా వాళ్ళకి తమర్లాటివాళ్ళని కలుపుకోగల తాహతూ-శక్తి వుండొద్దూ ? తమ వుప్పు తింటూన్న తమకే చెబుతున్నానని ఆగ్ర హించవద్దు. తమ ఒంటిమీద ఈగవాలితే భరించలేనునేను. తమరు గొప్ప ఆపదలో వున్నారు ప్రస్తుతం. మేం పూజించే పశువు అది. తమ ఆవరణలో హత్య చేయబడి పడివుంది, మావాళ్ళకి మతో న్మాదం హెచ్చు. ఈ సంగతి నలుగురికి తెలిస్తే ఏంకొంపలంటుకుంటాయో అని నా ప్రాణం కొట్టుకుపోతోంది. ఏమోయ్ : ధర్మసందేహం .... .... నిన్నే వెంటనే ఇలారా'

కాపలావాడు వచ్చాడు.

'చూడూ, అన్నిగేట్లకీ జాగ్రత్తగా తాళాలు వేసేవుకదూ........మరోమారు చూ(డు). పిట్టపురుగుని లోపలికి రానియ్య కూడదుసుమా ! నీ అజాగ్రత్తే దొరగారి పీకలమీదికి తెచ్చింది, జాగ్రత్త .... వరండాల్లో లైట్లన్ని అర్పుయ్యకున్నాను, అలాగే, చేశావు కదూ?'

ధర్మ సందేహం తలఊపి వెళ్లి పోయాడు.

'ఇంకానయం ఆ ప్రభువు మనపట్ల ఉన్నాడు. శీతాకాలం, రాత్రివేళా కాబట్టి యీ మారుమూల జరిగిన యీ ఘోరం యింకా ఎవరికీ అందినట్టులేదు. కబురు అందిందంటే యీస్టూడెంటు కుర్రాళ్లని మనం పట్టగలమా: ఈపాటికి యీ భవనం భవనమంతా పెట్రోలులో స్నానమాడి నిప్పురంగు చీరకట్టుకుని సెగలలో పొగ లతో ప్రళయ నృత్యం చేస్తూ ఉండక పోనా!'

## గడుసుదనం

చేతులకు వాచీ లున్న ముగ్గురు ఆసాములు దగ్గరకు వెళ్ళి ఒకాయన "టైమెంతయింది బాబూ" అని అడిగాడు.

1డు :-ఏడూ, పది నిముషాలు.(అని గడుసుగా చూసాడు.)

2వ వాడు:-సరిగ్గాఏడు. (అన్నాడు దర్జాగా)

3వ వాడు:-ఐదు నిముషాలు తక్కువ వేడు.(అన్నాడు సానుభూతి వరంగా)

ఫాదరీ గుండె దడదడ కొట్టు ంది సురుచిరమూ, శుభప్రదమూ అయిన ంకా యీ సుందర జగంలో మిగిలి ఉ దని నమ్మే సున్నిత హృదయుడాయన.

'నో .... ఐ కాన్ట్ ఎగ్రే.... త న వాళ్ల మాట నాకు తెలీయదుగాని మన స్కూల్లో చదువుకున్న పిల్లల కమ శిక్షణ వేరు. వాళ్లలా చెయ్యరు.. యు ఆర్ రాంగ్' 'తమకి చెప్పగల పా న్ణి కానని నాకు స్పష్టంగా తెలుసు. కాని ఏం చెయ్యను: కాని తమకి మనవి చె య్యక తప్పేటట్టులేదు. మనస్కూల్లో ఉ ంత వరకు మన పిల్లల క్రమశిక్షణ గానే ఉంటుంది. కాని వాళ్లు రోజంతా ఇ ్లోనే ఉండగా? ఇంటిదగ్గర ఒక ఆదర ము, ఒక నియమమూ ఏడుస్తేగా! తండ్రి ంచ గొండీ, తల్లి వ్యభిచారిణీ అను ండి. ఇది పిల్లల కళ్లపడితే - ప్రతిక్షణం ట్టలు తెచ్చుకొని పారేవాళ్ళ శక్తిని ఎట పు మళ్ళించాలి! ఇదిగో దాని పర్యవ సమే నేటి యి విద్యార్థుల అలజడికి కా ణం. వాళ్ళలో కల్లోలం లేపడానికి ఎ ంటి చిన్న సంఘటన అయినా చాలు. అ మలో మాకు ఇంతతిండి పెట్టి మారాజీ నేడు మారణ హోమం జరిగింది. మావా ఊరు కుంటారా!'

'అయితే ఇప్పుడేంచేదామంటా ?'

'అందుకే....అందుకే.... దాని సమే బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాను. బుగు రటూ నలుగురిటూ కాళ్ళకి మోకు కట్టి మోసుకునెళ్ళినా కదుల్తుందా అన్నట్లు ఉంది ఆ ఆవు. లేకపోతే చీకుచింతా ండా నిమిషాల మీద తల్లించి వెయ్యనూ తమ దాకా రానిద్దునా?.... పోనీ ....త రే ఓ పని చేస్తే!!

'ఏమిటి?'

'చెబుతా చెబుతా .... త రేం అనుకోరనే ధైర్యం ఉందినాకు. త్రికి మెయిల్ అందుకుని మెడ్రాసు వెళ్ళి ండి రేపు అక్కణుంచి విమానంలో తమరి దేశం వెళ్ళిపోవచ్చు. వీళ్లు తమర్ని బతక నియ్యరు....నాకు తెలుసు .... మనకి తెలిసిన జాగ్రత్త లేవో మనం తీసుకున్నాం గాని యీపాటికి యీ వార్త ఊరంతా పొక్కిపోయి కోపతాపాలతో అంతా కుత కుత ఉడికిపోతూ ఉంటారని నా ఉద్దేశం.

'అదెలా, మన ముగ్గురికీ తప్ప తెలీదే! అన్నాడు ఫాగారీ ఒణికిపోతూ.

'పెదవి దాటితే పృథివి దాటుతుందని మాలో ఒక సామెత. మనం గేటుతాళం వేయించాంగాని ధర్మ సందేహాన్ని ఒక గదిలో పెట్టి తాళం వెయ్య లేదు గద!'

'అవునవును పొరపాటే.... నేను కర్రతో అవుని కొట్టడం కళ్ళతో చూసింది వొక్కడే అయివుంటుంది. వాణ్ని ఆపేరు కారేం?'

'అయ్యో అయ్యో....అందుకే తమర్ని మళ్ళీ మళ్ళీ సత్తెకాలపువాళ్లు అనవలసి వస్తోంది. కళ్ళతో చూసినవాడే వచ్చి చెప్ప నక్కరలేదు. పుచ్చిన కర్రా చచ్చిన కుక్కా కూడా వచ్చి సాక్ష్యాలు యివ్వ గలవు మా కోర్టులో. ఇంతకీ కోర్టు దాకా తెచ్చే శ్రమ కలిగించరు మా పిల్లలు. ప్రస్తుతం వాళ్లే రక్షకభటులూ, న్యాయ వాదులూ, న్యాయమూర్తులూ అన్నీ.... అప్పటి కప్పుడే తీర్పూ శిక్షా జరిగిపోతుంది. ఇందాక మన ధర్మసందేహంగాడు మా యింటికి వచ్చి నాతో చెప్పడం మటుకు రహస్యంగానే చెప్పాడనుకోండి, కాని ఏం చేస్తాం, వాడి గొంతుక పెద్దది. అది గాక తమకూ నాకూ ఉన్న ఆత్మీయత వాడి కెందు కుంటుందీ? ఉండండి.... ఏమిటా గోల? కొంపదీసి హోమగుండంగాడుగాని నాలుగు హాస్టల్లోకీ వెళ్ళి కుర్రాళ్ళని ఉసి గొల్పి రావడంలేదు గద....లేదులెండి.... మా పక్క వీధిలో పెళ్ళి జరుగుతోంది వాళ్ళ గొడవే అయి వుంటుంది. అమ్మయ్య హడలి ఛచ్చాను. కొంచెం మంచి తీర్థం వుంటే యిప్పించండి.'

షణ్ముఖశర్మ ఒక గ్లాను ఖాళీచేసేలోగా గేబ్రియల్ నాలుగు గ్లాసుల మంచినీళ్ళు ఖాళీ చెయ్యడం ఆతనికెంతో తృప్తి నిచ్చింది.

'ఎవడో హోమగుండం అన్నారు.... ఎవరతను?' అన్నాడు ఫాదరీ హీన స్వరంతో.

'మా యింటి ఎదురుగుండా మేడ మీద ఉంటున్నాడండీ....ఇందాక తమరు ధర్మ సందేహాన్ని మా యింటికి కబురు చెప్పి రమ్మన్నారే, సరిగా ఆ కబురు అందజేసే వేళకి వాడి కిటికీ తలుపులు తెరుచుకున్నాయి. విన్నాడో లేదో నేను నిర్ధారణగా చెప్పలేనుగాని యిలాంటి విషయాలంటే చెప్పలేని ఆసక్తి వాడికి. ఎంత రక్తపాతము జరుగుతే అంతగా మనం ముందడుగు వేస్తున్నామని త్రికరణ శుద్ధిగా నమ్మే మొదటిరకం రౌడీ వెధవవాడు. క్రిందటేడు మన వూరి సైన్సు కాలేజీ యూనియన్ ప్రెసిడెంటు వాడే. పదవీ విరమణ చేశాక వాడ్ని విద్యార్థులందరూ నాయకుడిగా చూసుకుంటున్నారు.

గేబ్రియల్ మొహం పూర్తిగా మాడి పోయింది. అది శర్మకి కనపడకుండా మొహం మరో వైపుకు తిప్పుకున్నాడు.


'డబ్బు వెదజల్లి యీ వెధవలందరి నోళ్లూ కట్టించడం పెద్ద బ్రహ్మ విద్యకాదు గాని, తమ రిలాంటివాటికి ఒడబడరని నాకు తెలుసు. అంచేతే అంటున్నాను, మా వాడి మొహాన్న ఏ ఆయిదు వందలో కొట్టేసి - ఎందుకలా చూస్తారు? అపును అయిదు వందలే. చాలు. పూటకి కుంచెడు పాలు యిస్తుందని మా బావమరది అంటే మాత్రం మనం నమ్మడమా ఏమిటి? చిత్తగించారు కదూ - వాడికా మాత్రం ముట్టచెప్పి తమరు రైలెక్కిపొండి బతి

కుంటే మరోచోట బిడిపెట్టుకో ప్పు. మరో గత్యంతరం లేదు. ఈ అం లూ అవీ యిలాంటివాటికి మీరెలాగా స పెట్టు కోలేరు....ఇక ఈ స్కూలన్నారా దీని జాతకం బాగులేదు. లేకపోతే ఎక్క డో ఆ ఆవు యిక్కడికొచ్చి మీ చే ల్లో చావడ మేమిటి? రేపీపాటికి యిద ంగా భూమట్టం అయిపోతుంది. దీన్ని ( హ్మ దేవుడు ఆపలేడు. కానియ్యండి.. ఏం చేస్తాం?'

పాదరీ ఉద్రేకంతో బల్లమీద గు ను.

'నో....నో....నా కంఠంలో ( ాణ ముండగా యీ బిల్డింగ్ కూలదో య్య వివ్వను. ఇది నాశనం కాకుండా వరి వరకూ చూస్తాను నేను. ఎటిసీకాస్ట్' లా బల్ల గుర్దరంలో అతని పండు జుత్తులో ంచి కొబ్బరి పువ్వు ఒకటి పైకి వచ్చి బల్ల ుద పడింది. తను నాటి పోషించిన కొ బ్బరి చెట్టు కింద మంచి వెడుతూంటే ్రత జ్ఞతతో తన మీద వర్షించిన ప్రేమపు ్ఠం అది. ఈ పిల్లలు ఈ పువ్వులు.. ఈ పిల్లలు....తను పెంచి పోషించిన ంత మధురమైన అందమైన బాధ్యత ు ంచి తప్పించుకుని పారిపోయే భీరువా ు? పిల్లలు అందరూ రాళ్లేనా? కాద ... అందులో రత్నాలు వున్నాయి. ( న్ని మట్టిబెడ్డలేనా? కాదు. కాదు. ఇం ్లో మాణిక్యాలు దొరుకుతాయి. వెతికి ట్టు కోవటంలో ఉంది. ప్రేమించి తీర్చి ిద్ద డంలో ఉంది. పువ్వులతో సరిపెడితే ా? చెట్టుమంచి గుత్తులు గుత్తులు కొ ్బరి కాయలు వెయ్యాలి. పిల్లలతో పి ై పోయి వాళ్ళతో ఎక్స్కర్షన్‌కి వెళ్ళాలి ఆ కొబ్బరి బొండాల చల్లని నీరు అం ూ అందుకోవాలి. మతానికి దూరమై దీ, మనిషికీ, మనిషికీ దగ్గర చేసేదీ, అ ో పిల్లలకైనా చెప్పగలగాలి. చెప్పగల ిలి ఏమిటి, చెప్పి తీరాలి.

పాదరీ గేబ్రియల్ నిశ్చయానికివచా ను




సేఫ్ తెరిచాడు. గబగబా చెక్ బుక్ తీశాడు. షణ్ముఖం పేర అయిదు వేలకి చెక్ రాశాడు. మళ్ళీ ఏమనుకున్నాడో రాసిన కాగితం చింపేశాడు. పర్సు తీసి రెండు వంద రూపాయిల నోట్లు తీసి అతని చేతిలో పెట్టేడు.

'చూడండి మిష్టర్ శర్మా....నే చెప్పేది జాగ్రత్తగా వినండి. వీలైనంత తొందరగా ఆ ఆవు శరీరాన్ని యిక్కణ్నుంచి తరలించి వెయ్యండి. ఎవర్ని కబురంపిస్తారో ఏం చేసుకుంటారో అంతా ఈ పన్నెండు లోగానే అతి రహస్యంగా జరిగిపోవాలి. ఆ ఖర్చుల నిమిత్తమే ఈ డబ్బు యిచ్చాను. రేపొద్దున్న సరిగా పదకొండున్నరకి మీరు మా బంగళాకి రండి. ముందు చెక్కిద్దామనుకున్నాను గాని మా పేర నేను చెక్కివ్వడం ఎందుకు జరిగిందని తర్వాత ఏదేనా గొడవ రావచ్చు అది మీకూ నాకూ కూడా మంచిదికాదు. ఎందుకొచ్చిన గొడవ: ఇప్పటికి జరిగింది చాలు, మనీ విత్‌డ్రా చేసి రెడీగా ఉంచుతాను. ఎంత ఆయిదు వేలు చాలుగదూ? మీ బావమరిదీ, ఆ స్టూడెంటు లీడరూ, ధర్మసందేహంగాడూ, మీరూ ఇంకెవరయినా సరే ఎవరికేం పంచుతారో ఏమో అంతా మీదే పూచీ....ఇది మళ్లీ ఎక్కడా పొక్కకూడదు, వింటున్నారా?

'చిత్తం....చిత్తం....'

'నాదృష్టిలో అందరికంటె ఎక్కువ నష్టపోయినవాడు మా బావమరిది. అందరి కన్న పాపం అతని కెక్కువ ముట్ట చెప్పండి. పిల్లలవాడు. ఈ స్కూలు భవిష్యత్తు నా వ్యక్తిగత శ్రేయస్సూ అంతా మిమ్మల్ని నమ్మి మీ చేతులలో పెడుతున్నాను. సరేనా?'

'ఎంతమాట—ఎంతమాట....ఏవైనా హెచ్చుతగ్గులు వస్తే ఆ గోపాలకిష్టుడు నాపీక తీసెయ్యడా?'

గేబ్రియల్ వెళ్ళిపోయాడు.

అణ్ముఖశర్మ అసహ్యంగా అటువైపు చూశాడు....ఆలోచించసాగేడు.

'ఎవడ్రా నువ్వూ? ఎక్కణ్నుంచో వచ్చి మామీద ఆధిపత్యం చెలాయిస్తావా? నీ ఏడుపేదో నీ దేశంలో ఏడవక, మత ప్రచారం మిషతో మాదేశం వచ్చిందే చాలక, యీ పుణ్యభూమిని యింకా కలుషితం చేస్తావా? మా ప్రతి రక్తబిందువూ మిమ్మల్ని ద్వేషిస్తూ ఉంటుందనీ సమయం

దొరికితే చావుదెబ్బ కొట్టుకువదలిపెట్టుదనీ అమాత్రం తెలీదా మీకు! నన్ను ఎప్పుడు కబురంపించావో అప్పుడే నీ రోజు మూడింది. నీస్కూలు తగలడింది. ఇంకా నీ అదృష్టం బాగుంది. అయిదు వేలూ రాసిన చెక్కు ఏకారణంచేతో వెనక్కి తీశావు. లేకపోతే ఈఊరు ఊరంతా యీ ఆవరణలో నిండిపోయేటట్లు యీపాటికి ఏర్పాట్లు చేసిఉండనా! ఇప్పుడయినా మించి పోయిందేముంది: ఎన్నాళ్ళనుంచి కాచుకు చూస్తున్నావో, పగబట్టి, పొంచిఉండి చే జేతులా గోహత్యకు పూనుకున్నావు లేక పోతే ఒక్కదెబ్బతో గోవుచావడం ఎక్కడేనా విన్నామా? నీ గోరోజనం యిన్నిన్ని యిహాన్నే వెళ్ళగక్కించకపోతే యింకెందుకు? ధర్మసందేహం! ఏమోయ్.... ఎక్కడయ్యా నువ్వూ'

'వస్తున్నా బాబుగారూ. ఏం మేష్టరూ పిలిచారా:'

'అవునయ్యా.... చూడు. కరీంపేటకి వెళ్ళి జమాజట్టీ లాంటి నలుగుర్ని తీసుకురా.... దీన్ని యిక్కన్నుంచి తరిచి వెయ్యాలి .... రోఖ్ఖూ అన్నీ వాళ్ళనే తెమ్ముకోమని చెప్పు. చూడు పాపం ఎలాఉందో యిది. రెండేండ్లయి వట్టి పోయి.... తిండలేక చిక్కిపోయి... బతికున్నప్పుడయినా చచ్చినట్టు కనిపించేది. ఇకం ఏలా చచ్చిపోయిందో ఏమిటో వాళ్ళతో నువ్వేం అనకు.... అన్నీ నేను చూసుకుంటాను. అన్నీ సరిగ్గా చేసుకురా.... ఇదిగో రెండొందలు. వాళ్ళకేం యిస్తావో నువ్వేం తీసుకుంటావో రెండోకంటివాడికి తెలీకూడదు. జాగ్రత్త....'

ధర్మసందేహం పచ్చనోట్లు కళ్ళకద్దుకుని రొంటిన దోపుకుని పరిగెత్తేడు. గేటు వేసేసి షణ్ముఖశర్మ లోపలికొచ్చాడు ఆలోచిస్తూ: 'నేను తింటాను, ఒకడికి పెడతాను. అందరికీ ఇంత కరుణ రసదృష్టి ఉంటే లోకం ఎప్పుడో బాగుపడి పోను. వీడికో పదో పరకో ఇచ్చి మిగిలింది కాజేస్తే నాకు అడ్డెవరు? అయినా నా అయిదు వేలూ నాకు ముడుతోంది గదా! హోమ గుండం అనేది కల్పిత పాత్ర అని ఎవరికైనా తెలుస్తుంది. మా బావమరది అనేవాడు లేనేలేడనీ జగపతి శాస్త్రులు నా అపూర్వసృష్టి అనీ ఎవరు పోల్చగలరు? వెర్రి గేబ్రియల్! ఈ తూర్పు బుర్రల ముందు వాళ్ళవనగా ఎంత! ఇంతకీ ఆవు ఎవరిదో ఎవరికి తెలిసి చచ్చింది! ఆది ఎవరిదనే చచ్చు ప్రశ్న దేనికి? అది మాజాతికీ జీవకర్ర. దాన్ని చేతికర్రతో మోది చంపితే భరించటానికి మేమేనా అంత గాజులు తొడిగించుకున్నది! ఇంతకీ దీన్నిక్కన్నుంచి తొలగింవేస్తే రేపొద్దున్న దీన్ని వీడుచెంపేరని నలుగుర్నీ నమ్మించడం ఎలాగ?'

షణ్ముఖశర్మ పచారు వేస్తూ ఆలోచించ సాగేడు. అట్టే సేపు గడవకుండానే అతని మొహంలోకి ఒక వికృతదరహాసరేఖ వచ్చిపడింది. వాహకులచేత దీని శవాన్ని పశువుల ఆస్పత్రికి చేర్పిస్తేసరి....అక్కడి వెటర్నరీ డాక్టరు ఎవరు, అపరిమితకుటుంబంగారు, తన కోవలోకి చెందని వాడేం కాదు. వాడిచేత పోస్టుమార్టెమ్ చేయించవచ్చు. కావలిస్తే నిజమే చెప్పి చావనీ, ఏంచేస్తాం! గోవు ప్రాణం ఎందుకు పోయిందో కొట్టిన దెబ్బేకదా దాఖలా! ముందు ఆ అయిదువేల రొక్కం చేతిలో పడ్డాక ఎంత కథయినా నడుపుకుని రావొచ్చు.

కొద్దిగా వెన్నెల వచ్చింది. షణ్ముఖ శర్మ తలెత్తి బిల్డింగ్‌వైపు చూశాడు. 'ఏమాత్రం వెలుగుతావో ఇప్పుడే వెలిగెయ్యావే భవనమా' పాపం రేపీపాటికి నీ నామరూపాలు ఉండవుగదా! మా యజమాని మతప్రచారకులుంగారు పాపం ఆసుపత్రిలో మూలుగుతూనే ఉంటాడో కుంభీపాక నరకంలో కూరముక్కలా పెనంలో వేగుతూ ఉంటాడో....'

శర్మ గోవుశరీరం దగ్గిరకొచ్చేడు. అతనికి నవ్వొచ్చింది. చచ్చిన గోశరీరం ఖరీదు అయిదువేల రూపాయలు! ఈసారైనా జాలరీ వీధికి ఎగబడకుండా సొమ్ము జాగ్రత్తపెట్టి పెద్దపిల్లకి పెళ్ళి చెయ్యాలి.

సాపం వెనకకాళ్ళ రెండిటిమధ్యా చావుదెబ్బ తగిలినట్లుంది, కసాయివాడు ఎంత పనిచేశాడు! శర్మకి ఎప్పుడో చిన్నప్పుడు చూసిన సినిమాలో పాటకో ఓ చరణం జ్ఞాపకం వచ్చింది. అనుకోకుండా పైకి పాడసాగేడు. గోమాతా నిను కొలచిన వారికి, కొరత తీరునట, కాదా?'

వాళ్ళు వస్తున్నట్టున్నారు. అడుగుల చప్పుడు దగ్గిరవుతోంది. పాదరీ చేతికర్ర దెబ్బతగిలి ఆవు చచ్చిపోయిందనే సంగతి వాళ్ళకి తెలియనివ్వడం ప్రమాదకరం. ముందే అంతా గోల అయిపోతే తన చేతిలో పడవలసిన రూపాయలు పడవు. కేవలం వృధ్ధాప్యంవల్ల చచ్చిపోయిందని వాళ్ళని నమ్మించాలి. దెబ్బ కనపడకుండా, తోక దగ్గర అడ్డుగా, కూచున్నంత పని చేశాడు షణ్ముఖం. అసలే కముకు దెబ్బ తిని, సొమ్మసిల్లి చచ్చినట్టు పడిఉందేమో. దెబ్బతిన్న ఆయావు పట్టుమీద కూచోగానే వెర్రిరొప్పి కలిగింది .ఆవుకి ఆభరించలేని బాధతో పిచ్చి బలం వచ్చేసింది దానికి. శక్తిఅంతా కూడగట్టుకుని ఒక్కసారి లేచి ఒళ్ళు తెలియని బలంతో తన్ని గెంతు వేసింది.

ధర్మ సందేహం, యమకింకరుల్లాంటి నలుగుర్ని తీసుకుని .అక్కడికి వచ్చేసరికి ఆవు స్థానంలో శర్మ ఒళ్ళు హూనమై మూలుగుతూ కనిపించాడు. ఆవు కష్టపడి కాంపౌండ్ గోడ గెంతి, అవలవైపు చేరుకుంది.

